# పత్రికా ప్రకటన

## భళా అనిపించిన బాలల ప్రసంగం

## ఆంగ్ల మాద్యమం కావాలంటూ వేడుకోలు

వీఎంఆర్డీఏ, నవంబర్ 15: బాలల దినోత్సవం లో భాగంగా నవంబర్ 14న వీఎంఆర్డీఏ ఆధ్వర్యం లో నిర్వహించిన బాలల కార్యక్రమం లో క్వీన్ మరీస్ హై స్కూల్ కు చెందిన బాలికలు సంధ్య, మంగవేణి తమ ప్రసంగంతో భళా అనిపించారు. తెలుగు మీడియంలో చదువుతున్న ఈ బాలలకు ఆంగ్ల మీడియం లో చదవాలని ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంగ్ల మాద్యమం తమ పాలిట వరమని భావిస్తున్నామని అన్నారు. మా ఆలోచనకు మద్దతు నివ్వాలని కోరగా ప్రేక్షకుల నుండి చప్పట్ల రూపం లో అనూహ్యా మైన మద్దతు లభించింది. వేదిక పై అతిధులుగా నున్న విశాఖపట్నం జిల్లా ఇన్చార్జ్ మంత్రి కురసాల కన్నబాబు, పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు, మెట్రోపాలిటన్ కమిషనర్ పి. కోటేశ్వర రావు ఈ బాలికలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మంత్రి కన్నబాబు స్పందిస్తూ బాలల భవిష్యత్తు కోసమే ఆంగ్ల మాద్యమం అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎలాంటి అవాంతరాలు వచ్చిన, ఎందరు అడ్డుకున్న ఆంగ్ల మాద్యమాన్ని అమలుచేసి తీరుతామని స్పష్టం చేశారు.

జారీ: పి. ఆర్ ఓ, వీఎంఆర్డీఏ